# ౦ండవ భాగము:

## క్రీస్తు రాకడ

బైబిలు చర్చనీయాంశము మూడు ప్రతిపాదనలలో సంగ్రహించవచ్చు: "యేసు వచ్చుచున్నాడు", "ఆయన వచ్చియున్నాడు," మరియు "ఆయన మరల వచ్చును." ఆయన తిరిగి వచ్చుననేది మహా సంతోషకరమైనదియునైయున్నట్టు క్రొత్త నిబంధన ఉపదేశిస్తుంది. క్రైస్తవ సిద్ధాంతాలలో అంత ఎక్కువైన ఆసక్తిని ఊహను రేకెత్తించిన మరే అంశం లేకపోవచ్చు.

"ఎలా?"; "ఎప్పుడు?"; "ఎక్కడికి?"; "ఎందుకు?" అనే ఆయన రాకడను గూర్చిన ప్రశ్నలు అనేక రకములైన జవాబులను రేపాయి. ఈ ప్రశ్నలకు బదులివ్వడానికి మనకు తగినంత సమాచారముంది, కాని మన కుతూహలాన్ని పూర్తిగా తీర్చడానికి గాని, ఈ ప్రశ్నలకు సంబంధించిన వివరాలన్నింటిని ఇవ్వడానికి గాని తగినంతగా లేదు.

ఈ అంశం మనోహరమైనదియు మనయోచనకు పాత్రమైనదియునైయున్నా, క్రీస్తు ప్రభువు యొక్క రెండవ రాకడకు సంబంధించి ప్రతిదీ గ్రహించడం మన రక్షణకు అవసరముండదు. ఆయన రాకడకు చుట్టునున్నవియు ఆ తరువాత జరుగనైయున్నవి యునైన వాటినన్నిటిని మనం ఎరిగియుండి కూడ, ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన అంగీకరించునట్లు మనం జీవించకపోతే, మన జ్ఞానమంతా పనికిరాకుండపోతుంది.

ఆయన వచ్చునప్పుడు ఏమి జరుగుతుందో అనే సంగతులను ప్రభువు సూచించారు ఆయన ప్రత్యక్షత కొరకు సిద్ధపడే బుద్ధిని పుట్టించడానికి వీటిని తెలిపారు. "కావున ఏ దినమున మీ ప్రభువు వచ్చునో మీకు తెలియదు గనుక మెలకువగానుండుడి" అని ఆయన చెప్పారు (మత్తయి 24:42).

ఈ భాగంలో, క్రీస్తు మరల ప్రత్యక్షమైనప్పుడు ఏమి జరుగుతుంది, ఆయన భూమి మీద పరిపాలన చేస్తారా లేదా, పునరుత్థానంలో ఏమి జరుగుతుంది, తీర్పు దినము ఎలా ఉండబోతుంది – వంటి విషయాలను పరిశీలించుదాం.